తమిళనాడు • బుధవారం 21 నవంబరు 2018 ఆంధ్రజ్యోతి

## 'శ్రీరామచంద్రా' ఆస్పత్రిలో

# వెన్నెముక చికిత్సా కేంద్రం ప్రారంభం

టీనగర్, నవంబరు 20: స్థానిక పోరూరులోని శ్రీరామ చంద్ర వైద్య కళాశాల ఆసుపత్రిలో మంగళవారం నూతన సాంకేతిక సదుపాయాలతో కొత్తగా వెన్నెముక శస్త్రచికిత్సా కేంద్రం ఏర్పాటైంది. ఈ కేంద్రాన్ని అమెరికాలోని అట్లాంటా ప్రాంతానికి చెందిన వెల్‌స్టార్ కెన్నిస్టోన్ హాస్పిటల్ కో- చైర్మన్ డాక్టర్ టపన్ దఫ్తారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శ్రీరామచంద్రా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్ పీవీ విజయరాఘవన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్స్ హెచ్‌ఓడీ డాక్టర్. వీగోపీనాథ్ మేనన్, వెన్నెముక శస్త్రచికిత్సా వైద్యనిపుణుడు డాక్టర్ కె.కార్తీక్ కైలాష్, ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. మోహన్‌కుమార్, స్పైన్ సర్జరీ కన్సల్టెంట్ డాక్టర్ విగ్నేశ్ జయబాలన్ తదితరులు పాల్గొన్నారు.




వెన్నెముక చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించి ప్రసంగిస్తున్న డాక్టర్ టపన్ దఫ్తారి